

మురుగు కూపంగా మారిన బొడ్డొని కుంట

# అధ్వానంగా బొడ్డొని కుంట

- మురుగునీరంతా అందులోకే

ఖానాపూర్ లోని శాంతినగర్ కాలనీలో గల బొడ్డొని కుంట మురుగు కూపంగా మారింది. అధ్వానంగా మారింది. ఖానాపూర్‌లోని శాంతి నగర్, విద్యానగర్, సుభాష్‌నగర్ కాలనీలకు చెందిన మురుగు నీరంతా డ్రైనేజీల ద్వారా కుంటలోకి చేరుతున్నది. ఫలితంగా నీటి వనరులు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. దీంతో ఈ కుంటలో రజకులు బట్టలు ఉతకడం లేదు. ఆయకట్టు రైతులు సైతం క్రమేపీ పంటలు పండించడం మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల ఈ కుంట లో చేపలు మృత్యువాత పడ్డాయి. వారికి ఆర్థికంగా నష్టం వాటిల్లింది. కుంటలో పలువురు చెత్తా చెదారం వేస్తుండడంతో డంప్ యార్డును తలపిస్తున్నది. ఈ దారిలో ప్రజలు నడువాలంటే ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- ఖానాపూర్ టౌన్, జనవరి 9



నిర్మల్ అర్బన్ : క్రీడాకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

# రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- క్రీడా క్యాంపును సందర్శన

నిర్మల్ అర్బన్, జనవరి 9 : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్, ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపి నిర్మల్ జిల్లా పేరును నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గురుకులకు పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా క్యాంపును పరిశీలించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 17, 18, 19 తేదీల్లో అథ్లెటిక్, ఖోఖో రాష్ట్ర స్థాయి అండర్ 14, 17, 19 విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నారని పేర్కొన్నారు. 15 రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ నీరడి గంగా శంకర్ తెలిపారు. డీఈవో రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వృత్తి నైపుణ్యత పెంపొందించేందుకే ప్రత్యేక శిక్షణ కేంద్రం**

నిర్మల్ టౌన్, జనవరి 9 : వృత్తి నైపుణ్యత పెంపొందించేందుకే నిర్మల్‌లో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తామని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పేర్కొన్నారు. నిర్మల్‌లోని స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద డా. రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మోడల్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ప్రారంభించారు. 18 నుంచి 30 ఏళ్లలోపు ఉన్న యువతీ యువకులకు 500 మందికి శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఈవో రవీందర్‌రెడ్డి, పరిశ్రమల అధికారి నర్సింహ రెడ్డి, నిర్వాహకులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా పరిషత్ సమావేశం

నిర్మల్ టౌన్, జనవరి 9 : నిర్మల్ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో సుదీర్‌కుమార్ తెలిపారు. నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశానికి జడ్పీ కౌన్సిల్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

# చైనా మాంజాను విక్రయిస్తే చర్యలు



తనిఖీలు నిర్వహిస్తున్న ఫారెస్టు అధికారులు

భైంసా, జనవరి 9 : పతంగి దుకాణాల యజమానులు చైనా మాంజాను విక్రయిస్తే చర్యలు తప్పవని బాసర జోన్ ఎఫ్ఆర్‌వో రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం ఖానాపూర్‌లోని పలు పతంగుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజా అమ్మడం వల్ల మనుషులు, జంతువులకు హాని కలుగు తుందన్నారు. అధికారులు రషీద్, హర్షద్, కోటేశ్, తదితరులు ఉన్నారు.

# నైట్ హాల్ట్ బస్సు సౌకర్యం కల్పించండి

లోకేశ్వరం, జనవరి 9 : లోకేశ్వరం మండలం గడ్‌చాంద బామ్ని (కే) గ్రామాలకు నైట్ హాల్ట్ బస్సు సౌకర్యం కల్పించాలని మంగళవారం మండల నాయకులు డిపో మేనేజర్ అమృతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య కపిల్, ఎంపీటీసీ జై సాగర్ రావు, గ్రామ వీడీసీ చైర్మన్ అంబకంటి శ్రీనివాస్, శివాలయం కమిటీ చైర్మన్ రాజశేఖర్, లక్ష్మణ్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు విక్రయించొద్దు



కందుల తేమ శాతం చూస్తున్న సీఈవో ప్రజ్ఞశీల్

ఉట్నూర్ రూరల్, జనవరి 9: రైతులు పండించిన కందులు తొందరపడి తక్కువ ధర విక్రయించొద్దని సెర్ప్ ఎఫ్‌సీసీ సీఈవో కాంబ్లే ప్రజ్ఞశీల్ అన్నారు. మంగళవారం మండలంలోని గంగాపూర్, ఆలీపూర్, కామాయిపేట్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. గ్రామాల్లో దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోకూడదని సూచించారు. నేషనల్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రమాణాలు పాటించి వారికి విక్రయించడం ద్వారా మంచిధర లభిస్తుందని వివరించారు. తేమ శాతం 12 కంటే తక్కువగా ఉండేటట్లు ఆరబెట్టాలని అన్నారు. రైతులకు ఇంకా సమాచారం కావాలంటే మండల సమాఖ్య నందు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ రాజేశ్వర్, వీవోఏ చంపత్‌రావు, రైతులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఎంట్రీ

కడెం, జనవరి 9 : ఈ నెల 6వ తేదీ నుంచి ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నారు. 28 గ్రామ పంచాయతీలకు గానూ ఆరు పంచాయతీలుగా విభజించి ఆన్‌లైన్ చేస్తున్నారు. మండలంలో 12518 దరఖాస్తులు రాగా, 1697 దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు చేసినట్లు ఎంపీ డీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజేశ్వరి తెలిపారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, జనవరి 9 : మండల వ్యాప్తంగా 5 గ్యారంటీల పథకాలకు 5168 దరఖాస్తులు రాగా, కొత్త రేషన్, మెంబర్ ఆడిటింగ్, తదితర వాటికి 552 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ఎండీ జాకీర్, ఎంపీ డీవో విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. 2400 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఎంపీవో అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంటు సిబ్బంది ఉన్నారు.



దస్తురాబాద్ : దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న కార్యదర్శులు,ఉపాధి సిబ్బంది

# వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఎస్వో ప్రభాకర్

పెంబి, జనవరి 9 : అడవులు, వన్య ప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎఫ్ఎస్‌వో డీ ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని కోరకంటి, గోండు గూడ గ్రామాల్లో అడవులు, వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణులను వేటాడడం, అడవులను నరకడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. అడవులు, వన్య ప్రాణులను బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని సూచించారు. అడవులను నరికినా, వన్య ప్రాణులను వేటాడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యబాను, ఎఫ్‌బీవోలు స్వాగత్ రెడ్డి, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

# సన్మానం

కుంటాల, జనవరి 9 : తెలంగాణ ప్రైవేటు జూనియర్ కళాశాలల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా బోయి సాయిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వాసవి విద్యా సంస్థల చైర్మన్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ఆయనను సన్మానించారు. కార్యదర్శి జానకీరామ్, ప్రిన్సిపాల్ గట్టుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కళాశాలకు హాస్టల్‌ను మంజూరు చేయండి

కుభీర్, జనవరి 9 : కుభీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ సోముకు సంబంధిత వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ మేరకు సర్కారు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, మండల అధ్యక్షుడు రుషికేశ్, అర్చన, శిరీష, రాజ్‌కిరణ్ తదితరులు ఉన్నారు.

# అవినీతికి పాల్పడితే ఊరుకునే ది లేదు..

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- వాడివేడీగా సాధారణ సర్వసభ్య సమావేశం

ఖానాపూర్ రూరల్, జనవరి 9 : ప్రభుత్వ పథకాల అమలు సందర్భంగా ఎవరైనా అవినీతికి పాల్పడితే ఊరుకునేది లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఖానాపూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాడి వేడీగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్‌లు కానీ, ఎంపీటీసీలు కానీ, ఆయా శాఖల అధికారులు కానీ ప్రజలను డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించే బాధ్యత అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఉందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఎలాంటి అక్రమాలకు జరుగకుండా అధికారులు చూసుకోవాలని అన్నారు. ప్రతి సమస్యను దగ్గరుండి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోహిద్, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, ఎంపీడీవో బాలె మల్లేశం, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు



ఖానాపూర్ : రెంకోనివాగు బ్రిడ్జి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**శిథిలావస్థ బ్రిడ్జిలకు మహర్దశ**

ఖానాపూర్, జనవరి 9 : శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిలకు కాంగ్రెస్ హయాంలో మహర్దశ లభిస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. పట్టణ శివారులోని ఖానాపూర్–దిలావర్‌పూర్ రెంకొని వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులకు నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌నగర్ రెంకొని వాగు బ్రిడ్జిల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5.20 కోట్ల నిధులు మంజూరు చేసిందని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ రాజేందర్, కౌన్సి లర్ రాజురా సత్యం, ఏఎంసీ మాజీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, షబ్బీర్ పాషా, అమానుల్లా ఖాన్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు కుటుంబంలా పనిచేయాలి



ఉద్యోగులతో రీజియన్ మేనేజర్లు

భైంసా, జనవరి 9 : ఉద్యోగులు ఒక కుటుంబంలాగా పనిచేయాలని ఆర్టీసీ డిప్యూటీ రీజియన్ మేనేజర్లు ప్రవీణ్ కుమార్, ప్రణీత్ పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని ఆర్టీసీ డిపో నందు వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం వల్ల పని ఒత్తిడి పెరిగినా ఉద్యోగులు ఓపికతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ అమృత, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, చందు, అంబాదాస్, విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్ టౌన్, జనవరి 9 : నిర్మల్‌లోని గాజులపేట ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో బుధవారం అంతరాయం ఉంటుందని ఏడీఈ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 4 గంటలకు సరఫరా నిలిచిపోతుందని వినియోగదారులు సహకరించాలని పేర్కొలన్నారు.

# ఘనంగా రాజన్న ఆలయ వార్షికోత్సవం

రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పూజలు భక్తులు



లక్ష్మణచాంద, జనవరి 9 : మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ ప్రాంగణంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ అడ్వాల పద్మ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, గ్రామ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Katkam Mani Charan S/o Srinivas,** Occ: Business, R/o H.No. 13-183/13/D, JK Nagar, Near Ayyappa Temple, Khanapur, Dist. Nirmal, intended to deposit his title deeds of the over the property of the open plot no. 73 in Sy.no. 283/3/1/1/1/2, admeasuring total area 18 x40' = 720 Sq. feet = 80 Sq. yards 66.88 Sq. meters situated at Timmapur village, under Khanapur municipality, Dist. Nirmal, Dist. Nirmal, Telangana State which is bounded by East open plot nos. 39 & 40, West: 30' wide road, North: plot no. 72 and South: plot no.74. At present **Katkam Mani Charan S/o Srinivas** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.
Hence this notice.
**Sd/- J.KRISHNA MOHAN RAO,** Advocate
Road No 2, Shastri nagar ,
South Nirmal, Dist: Nirmal, Pin 504106,
Cell: No 9952298938

తెలంగాణ ప్రభుత్వము
దేవాదాయ ధర్మాదాయశాఖ
శ్రీ నాగోబా దేవాలయము, కేస్లాపూర్ గ్రా॥, ఇంద్రవెల్లి మం॥, ఆదిలాబాద్ జిల్లా

లేఖ సంఖ్య: 02/2024 తేది: 08-01-2024

**బహిరంగ వేలం ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మరియు భక్తులకు తెలియజేయునది ఏమనగా! శ్రీ నాగోబా దేవాలయము, కేస్లాపూర్ గ్రా॥, ఇంద్రవెల్లి మం॥, ఆదిలాబాద్ జిల్లా నందు తేది: 09.02.2024 నుండి తేది: 15.02.2024 వరకు జరుగు శ్రీ నాగోబా జాతర సందర్భముగా తాత్కాలికముగా 1.తైబజార్ నిర్వహించుహక్కు 2.వాహన పార్కింగ్ నిర్వహించుకొను హక్కు, 3.విద్యుత్ కనెక్షన్ ఇచ్చుకునే హక్కు 4. ప్యాలాలు, పుట్నాలు అమ్ముకునే హక్కు 5. కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకొను హక్కు తేది: 17.01.2024 బుధవారము రోజున ఉదయము 11.00 గంటలకు సదరు దేవాలయము వద్ద బహిరంగ వేలం పాట జరుగును. కావున ఆసక్తి గలవారు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ఇతర వివరములకు దేవాలయ కార్యాలయములో సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి 9966889222

# బడిలో బాలుడిని చేర్పించిన అధికారులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 9 : జిల్లాలో ఆపరేషన్ స్మైల్ కొనసాగుతున్నది. ముథోల్ మండలం నిగ్వ గ్రామంలో ఓ బాలుడు బడి మానివేసి పనికి వెళ్తుంటే రెస్క్యూ టీం వివరాలు తెలుసుకొని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. నిర్మల్‌లోని కురన్న పేట అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరో తర గతిలో చేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి దేవి మురళి మాట్లాడుతూ బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలకు సంబంధించి సమస్యలుంటే 1098 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ క్రాంతికుమార్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నల్ల గంగాధర్ తదితరులు ఉన్నారు.

# రాములోరి అక్షింతల పంపిణీ

కుంటాల, జనవరి 9 : మండలంలో ఆయా గ్రామాల్లో మంగళవారం అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ భక్తులకు అందజేశారు. కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు కొత్తకాపు నారాయణ, తాటి శివ, జక్కుల గజేంధర్, భుజంగం గణపతి, తదిత రులు పాల్గొన్నారు.



అయోధ్య అక్షింతలను భక్తులకు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

# నేడు సమావేశం

నిర్మల్ టౌన్, జనవరి 9 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం బుధవారం నిర్మల్‌లో నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు తెలిపారు. నిర్మల్‌లోని రాజరాజేశ్వర గార్డెన్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క హాజరవుతారని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు హాజరు కావాలని తెలిపారు.

# విద్యార్థి దశలోనే ఓటు విలువ తెలుసుకోవాలి



ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థి



ఓటు వేసేందుకు క్యూలైన్‌లో విద్యార్థులు

కుభీర్, జనవరి 9 : ఓటు హక్కు దాని ప్రాముఖ్యతపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పిస్తే నాయకత్వ లక్షణాలు అలవడుతాయని హెచ్ఎం దొంతుల సురేశ్ పేర్కొన్నారు. మంగళవారం పల్సి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో కీలకమైందన్నారు. ఎన్నికల నియమావళి గురించి వివరించారు. అంతకు ముందు పాఠశాలకు అధ్యక్షుడిగా అక్షయ్ అనే విద్యార్థి పుస్తకం గుర్తుతో విజయం సాధించారు. రెండో స్థానంలో సాయిబాబా నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాగుల చంద్రశేఖర్, రాజ శేఖర్, భాస్కర్‌రెడ్డి, నాగన్న, ఎర్రన్న, సీఆర్పీ బాలేరావు గంగాధర్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని జేసీకి వినతి

నిర్మల్ టౌన్, జనవరి 9 : జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్‌కు ఏబీవీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు అందడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, దినేశ్, లక్ష్మణ్, నితీశ్, శశి పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

